# దీపావళి విశిష్టత



నిత్ర 2021 క్యాలెండర్

Download Nithra Calendar Click Here

http://bit.ly/ntecpdf

# దీపావళి విశిష్టత


| విషయసూచిక | పేజి నెంబరు |
|---|---|
| ధన తేరాస్ లేదా త్రయోదశి | 06 |
| చతుర్దశి– నరక చతుర్దశి | 30 |
| దీపావళి అమావాస్య | 44 |
| కార్తీకమాసం | 54 |
| కార్తీకంలో పండుగలు | 60 |
| బలి పాడ్యమి | 93 |
| భగిని హస్త భోజనం | 98 |
| శ్రీ లక్ష్మి అష్టోత్తరశతనామావళిః | 107 |
| శ్రీ మహాలక్ష్మి స్తోత్రం | 111 |
| శ్రీ లక్ష్మి స్తోత్రం (ఇంద్ర కృతం) | 117 |
| అష్టలక్ష్మిస్తోత్రం | 122 |
| కనకధారా స్తోత్రం | 126 |
| మంగళ హారతి | 134 |





నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



# విన్నపము



నిత్ర పబ్లికేషన్స్ తరఫున మేము భక్తి, ఆంగ్ల పరిజ్ఞానం, విద్యా రంగం.. ఇలా అనేక రకములైన పుస్తకములను పి.డి.ఎఫ్. రూపంలో పాఠకులకు సరసమైన ధరలలో అందించుచున్నాము.

కానీ కొందరు పాఠకులు తాము కొనుగోలు చేసిన పి.డి.ఎఫ్. రూపంలో ఉన్న పుస్తకాలను వాట్సాప్ మొదలైన గ్రూపులలో షేర్ చేయుచున్నారు. ఈ విధంగా షేర్ చేయబడిన పి.డి.ఎఫ్. పుస్తకము కొద్ది గంటలలోనే అన్ని గ్రూపులలోకి చేరుచున్నది. దీనివలన మా పి.డి.ఎఫ్. స్టోర్‌లో ఆ పుస్తకము అమ్మకం విషయంలో తీవ్ర ప్రభావమును చూపుచున్నది.

మేము పుస్తకాల రూపకల్పనకు అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి విషయసేకరణకు అనేక గ్రంథములను, అంతర్జాలము శోధించి చేసిన ప్రయత్నములు ఈ విధముగా వ్యర్థమగుచున్నవి. కావున పి.డి.ఎఫ్. పుస్తకములు కొనుగోలు చేసిన పాఠకులు దయచేసి గ్రూపులలో షేర్ చేయవద్దని మా మనవి. ధన్యవాదములతో....

**- నిత్ర యాజమాన్యము**



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



## గణేశ స్తోత్రం

**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభః ।**

**నిర్విఘ్నం కురు మే దేవ సర్వ కార్యేషు సర్వదా ॥**



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



## ఐదు రోజుల పండుగ 'దీపావళి'.. ప్రత్యేకతలు ఇవే

హిందువుల పండుగలలో దీపావళి ప్రత్యేకమైంది. చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారనేది పురాణ ప్రాశస్త్యం. దీపావళి పండుగ అనగానే మనం తెలియకుండానే చిన్నతనంలోకి వెళ్లి పోతాం.

రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది. పురాణ కథనం ప్రకారం.. భూదేవి, వరహా స్వామి కి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావు లేని విధంగా తల్లి చేతి లోనే



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

మరణించేలా వరం పొందుతాడు. వర గర్వం తో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టి పీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింప జేశాడు. నరకాసుర సంహారంతో అందరూ ఆనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడు మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అన్ని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని అయిదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు.. కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం' తో ముగుస్తాయి.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



## ధన తేరాస్ లేదా త్రయోదశి

ఆశ్వయుజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, వాడని పాత సామాన్ల ను శుభ్రం చేస్తారు. కొత్త వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మి అష్టైశ్వార్యాల ను ప్రసాదిస్తుందని



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

నమ్ముతారు. అందుకే ధనలక్ష్మీ, కుబేరుల ను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. బంగారం, వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసినా శుభం జరుగుతుందంటారు. అమృతం కోసం దేవతలు క్షీర సాగరాన్ని మథించినప్పుడు ధన త్రయోదశి రోజునే లక్ష్మీ దేవి ఉద్భవించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది. ఏ వస్తువు ఇంటికి తెచ్చినా అది అమృతభాండం అవుతుంది.

**ధనానికి అధిదేవత 'శ్రీమహాలక్ష్మి.**

**ధనానికి అధినాయకుడు ఉత్తర దిక్పాలకుడైన 'కుబేరుడు'.**

సిరులకు, అష్టైశ్వర్యాలకు, నవ నిధులకు, సుఖ సంతోషాలకు అధి నాయకురాలైన ధనలక్ష్మి ని ధన త్రయోదశి నాడు ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ విశిష్టమైన పర్వదినం నాడు మనం ఏ భావనతో ఉంటామో, అదే భావం సంవత్సరమంతా కొనసాగుతుందని



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మరియు మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

నమ్మకం. లక్ష్మీదేవి ధన ప్రదాతగా ఆవిష్కారమైన రోజు కాబట్టి ఈ ధన త్రయోదశి నాడు బంగారు, వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీంతో ఏడాది పొడవునా తమకు ధనలక్ష్మీ కృపా కటాక్షాలు చేకూరతాయని విశ్వసిస్తారు. ఆర్థిక స్థిరత్వాన్ని అనుగ్రహించే కుబేరుణ్ని ధన త్రయోదశి నాడు వ్రతాచరణ పూర్వకం గా ఆరాధిస్తారు. కుబేరుణ్ని కుబేర యంత్ర సహితంగా పూజించడంవల్ల అక్షయ సంపదలు అందుతాయని భావిస్తారు . ధన త్రయోదశి నాడు బంగారు, వెండి ఆభరణాలతోపాటు రాగి, పంచ లోహ పాత్రలు కొనుగోలు చేస్తారు. రాబోయే సంవత్సరానికి ఇది సమృద్ధి దాయకమని నమ్ముతారు. అలాగే ఈ పర్వదినం నాడు ఇతరులకు రుణాల్ని ఇవ్వకపోవడం, వృథా ఖర్చులు చేయకపోవడం వంటివి సంప్రదాయాలుగా పాటిస్తారు.

పరిపూర్ణ ఆయుపుకోసం యమధర్మరాజు ను ధన త్రయోదశి నాడు పూజిస్తారు. ఈ రోజు సూర్యాస్తమయ సమయంలో ఇంటి ప్రధాన



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ద్వారానికి ఇరు వైపులా మట్టి ప్రమిదల్లో నువ్వులనూనె పోసి దీపాల్ని వెలిగిస్తారు. వీటిని యమ దీపాలు గా పేర్కొంటారు. యముడు దక్షిణ దిక్కుకు అధిపతి కాబట్టి, ఇంటి ఆవరణలో దక్షిణం వైపున, ధాన్యపు రాశిమీద దీపాన్ని వెలిగిస్తారు. ఈ యమ దీపంవల్ల సమవర్తి అయిన యముడు శాంతి చెంది, అకాల మృత్యువును దరిచేర నీయడని ప్రతీతి.

విష్ణుమూర్తి అనేక అవతారాల్లో ధన్వంతరీ స్వరూపం కూడా ఒకటి. ధన త్రయోదశి నాడే ధన్వంతరి క్షీర సాగర మథన సందర్భంలో అమృత కలశంతో ఉద్భవించాడంటారు. శ్రీహరి ఆయనకు జలుడు అని నామకరణం చేశాడంటారు. ఆరోగ్యంగా జీవించ డానికి ఉప యుక్తమైన ఆయుర్వేదానికి





నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ధన్వంతరిని అధిపతిగా నియమించాడని చెబుతారు. సప్త ధాతువుల్లో బంగారానికి వైద్య పరమైన శ్రేష్ఠత అధికంగా ఉందనీ, స్వర్ణ భస్మ సేవనంవల్ల మనిషి జీవన కాలాన్ని పెంపొందించుకోవచ్చని ధన్వంతరి వెల్లడించాడు. ధన త్రయోదశి కీ, బంగారానికి అవినాభావ సంబంధం ఏర్పడటానికి ఇది కూడా ఓ కారణంగా చెబుతారు. ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో, వారణాసి లో, తమిళనాడులోని శ్రీరంగంలో, కేరళలోని అష్ట ధన్వంతరీ ఆలయాల్లో ధన్వంతరిని ధన త్రయోదశి నాడు విశేషంగా ఆరాధిస్తారు.

ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి జయంతి కూడా ఈ రోజే. ఆరోగ్యమే మహాభాగ్యం.. అలాంటి మహాభాగ్యానికి అవసరమైన ఔషధ కర్త ధన్వంతరి. ఆయన కూడా క్షీర సాగర మథనంలో లక్ష్మీ దేవి, కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం లాంటి దివ్య శక్తుల తో పాటు ధన్వంతరి ఆవిర్భవించాడు. ఒక చేతిలో అమృతభాండం, మరొక చేతిలో ఆయుర్వేద గ్రంథంతో పాల



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

సముద్రం నుంచి తరలి వచ్చాడు. అందుకే ఆరోగ్యం కోసం, అనారోగ్యాల నుంచి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు. ధన్వంతరి కూడా శ్రీమన్నారాయణుని అంశని, ఆయనను పూజిస్తే లక్ష్మీదేవి సంతోషించి అనుగ్రహిస్తుందని అంటారు. అందుకే ఆయుర్వేద వైద్యులు చికిత్స ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారు. ధన త్రయోదశి ఆరోగ్యాన్ని, మహాభాగ్యాన్ని కూడా కలిగిస్తుంది.

అందుకే., ఈ ధన త్రయోదశి నాడు శ్రీ మహాలక్ష్మితో పాటు కుబేరుని కూడా ఆరాధిస్తారు. సాధారణంగా., ఈ లక్ష్మీ పూజను., సాయం సమయంలో ప్రదోష వేళలో వృషభ లగ్నం లో చేస్తారు. సూర్యాస్తమయం అయిన తర్వాత సుమారు 90 నిముషాలు ఈ ప్రదోషకాలం ఉంటుంది. ఆశ్వయుజ మాసంలో వృషభ లగ్నం రాత్రి సుమారు 7 గంటల నుంచి 9 గంటల వరకూ ఉంటుంది. . కనుక



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఈ సమయంలో శ్రీ మహాలక్ష్మి పూజను చేసుకుంటే చాలా మంచిది. కొన్ని ప్రాంతాలలో శ్రీ మహాలక్ష్మి, కుబేరులతో పాటు ధన్వంతరిని కూడా పూజిస్తారు.

ప్రతి ఒక్కరూ తమ తాహతుకు తగినట్లు బంగారం, వెండి, కొత్త బట్టలు, విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ధన త్రయోదశి నాడు ఏదైనా కొత్త వస్తువును కొనుగోలు చేస్తే శుభం జరుగుతుందని నమ్ముతారు.

హిందూ పురాణాల్లో చాంద్ర మానాన్ని అనుసరించి ఆశ్వయుజ మాసంలోని శుక్లపక్ష త్రయోదశికి 'ధన త్రయోదశి' అనిపేరు. ఈ రోజు ప్రత్యేకంగా బంగారాన్ని కొనుగోలు చేస్తారు. బంగారం, వస్త్రాలను కొనుగోలు చేసి, ఆ సాయంత్రం దీపాలు వెలిగించి లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతారు. మహిళలు అందమైన రంగ వల్లికలు వేసి, భక్తి గీతాలు పాడుతూ, నైవేద్యం సమర్పించి, మంగళ హారతి ఇస్తారు. ఇలా చేయడం వల్ల ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువుండి,



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

సిరి సంపదలతో తులతూగుతారని నమ్మకం. ప్రతి ఒక్కరూ తమ తాహతు కు తగినట్లు బంగారం, వెండి, కొత్త బట్టలు, విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ధన త్రయోదశి నాడు ఏదైనా కొత్త వస్తువును కొనుగోలు చేస్తే శుభం జరుగుతుందని నమ్ముతారు.

పురాణాల్లోని ఓ కథ దీని గురించి తెలియజేస్తుంది. హిమ అనే రాజు కుమారుడు వివాహమైన నాలుగో రోజు మరణిస్తాడని అతడి జాతకంలో ఉంటుంది. అతడి 16వ ఏట మరణం తథ్యమని జ్యోతిష్యులు పేర్కొంటారు. అయితే ఓ రాజకుమారితో అతడికి వివాహం జరిపించిన హిమ రాజు తన కుమారుడి ప్రాణ గండం గురించి కోడలికి వివరించాడు. పెళ్లైన మూడో రోజు తన భర్త ను మృత్యువును కాపాడేందుకు ఆమె లక్ష్మీదేవిని పూజించి, జాగారం చేసింది. విలువైన బంగారు, వజ్రాభరణాల ను ఓ పెట్టెలో ఉంచి, ప్రవేశ ద్వారం దగ్గర ఉంచింది. దాని చుట్టూ దీపాలు వెలిగించి, భగవంతుని స్మరిస్తూ, తన భర్త ను నిద్రలోకి జారుకోకుండా ఉంచింది.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఆ మర్నాడు ఉదయం యమ ధర్మరాజు ఆ ఇంటికి వచ్చేటప్పటికి ఆ దీపాల వెలుగులో ఆయన చూపు మసక బారిపోవడమే కాదు, లోనికి ప్రవేశించలేక పోయాడు. దీంతో ఆ ప్రాంతం నుంచి యముడు మెల్లగా వెళ్లిపోయాడు. తెలివిగా వ్యవహరించిన ఆ రాజకుమారి తన భర్త ప్రాణాలు దక్కించుకుంది. ఇది దీపావళికి ముందు త్రయోదశి నాడు జరగడంతో ఆ రోజు నుంచి 'ధన త్రయోదశి'ని నిర్వహిస్తున్నారు. ఈ పండుగను ఆయా ప్రాంతాల్లో వివిధ రకాలుగా జరుపుకుంటారు. మహారాష్ట్రలో నైవేద్య పేరుతో నిర్వహిస్తారు. కొత్తమీర విత్తనాలు పొడిచేసి అందులో బెల్లం కలిపి నైవేద్యం తయారుచేసి, లక్ష్మీదేవికి సమర్పిస్తారు. దక్షిణాదిలో ఆవులను ఆభరణాలతో అలంకరించి పూజిస్తారు. వ్యాపార సంస్థలను అందంగా అలంకరిస్తారు.



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## మరో కథ..

పాల కడలి లో శేషతల్పం పై పవళించే మహావిష్ణువు చెంత ఉండే మహాలక్ష్మి భూమి పైకి వచ్చిన రోజు ఈ ధన త్రయోదశి గా పురాణాలు చెబుతున్నాయి. మీకు శ్రీవెంకటేశ్వరుని అవతార కథ తెలుసుగా? కలియుగం ప్రారంభమైన తరువాత బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల్లో ఎవరు గొప్ప వారన్న విషయాన్ని తెలుసుకునేందుకు భృగు మహర్షి విష్ణు నివాసమైన వైకుంఠానికి వెళతాడు. అక్కడ తనను గమనించని లక్ష్మీ, విష్ణువులను చూసి కోపోద్రిక్తుడై, శ్రీహరి వక్షస్థలాన్ని తంతాడు. విష్ణువు ఆయన్ను క్షమించమని అడుగుతూ, కాళ్లు పట్టుకుని, ఆపై భృగువుకు అరికాలులో ఉన్న కంటిని చిదిమేసి ఆయన కోపాన్ని, అహంకారాన్ని హరిస్తాడు.

తన భర్త ఓ ముని పాదాలు పట్టుకోవడం, అంతకుముందు తన నివాసమైన విష్ణువు గుండెలపై కాలి తో తన్నడం నచ్చని లక్ష్మీదేవి అలిగి భూమి పైకి వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఆమె భూమిపై ఉన్న కరవీరపురాని కి (మహారాష్ట్ర కొల్హాపూర్) చేరుకుందట. లక్ష్మీదేవి భూలోకానికి వచ్చిన విషయాన్ని గమనించిన కుబేరుడు ఆ వెంటనే ఆమెను పూజించి.. లక్ష్మీదేవి కరుణను పొందాడు. లక్ష్మి వచ్చిన త్రయోదశి కాబట్టి, అది 'ధన త్రయోదశి' అయింది.



## ఈ పర్వదినాన ఏం చేయాలి?

బంగారం కొనుగోలుకు అత్యంత శుభప్రదమైన దినాల్లో ధన త్రయోదశి కూడా ఒకటి. నేడు శుచిగా స్నానాదులు ముగించిన తరువాత, ఏమీ లేని పేదలకు భోజనమో, వస్త్రమో, రొక్కమో దానం చేయాలి. ఇంట్లో ని ఆడపిల్లలను లక్ష్మీ



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మరియు మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

స్వరూపులుగా భావించి వారికి కానుకలు ఇవ్వాలి. లక్ష్మీదేవిని స్వర్ణ పుష్పాలతో అర్చించాలని చెబుతుందీ పండగ. స్వర్ణపుష్పాలు లేనప్పుడు, బంగారమంటి మనసుతో అర్చించినా లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుంది.

## ధంతేరాస్‌లో ఏమి కొనాలి

- బంగారం , వెండి వస్తువులు- ధన్ తేరస్ రోజున బంగారం, వెండిని కొనడం చాలా శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజు కొనుగోలు చేసిన వస్తువులు అనేక రెట్లు పెరుగుతాయని చెబుతారు. ఇది మాత్రమే కాదు, మీరు ఈ రోజు వెండి లక్ష్మి-గణేష్ నాణేలను కూడా కొనుగోలు చేయవచ్చు.
- చీపురు- ధన్ తేరస్ రోజున చీపురు కొనడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది. చీపురు ను లక్ష్మి రూపంగా భావిస్తారు. ఈ రోజు చీపురు కొనడం వల్ల పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతో పాటు ఎలాంటి ఆర్థిక



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఇబ్బందులైనా తొలగిపోతాయని చెబుతారు. అలాగే, చీపురు కొనుగోలు చేసేటప్పుడు, దాని నియమాలను గుర్తుంచుకోవడం కూడా ముఖ్యం.

- వాహనం– ఈ రోజు ఏదైనా వాహనం కొనడం శ్రేయస్కరం అని అంటారు. కాబట్టి మీరు కారు, బైక్ లేదా స్కూటర్ మొదలైనవి కొనాలని ఆలోచిస్తుంటే, మీరు దానిని కొనుగోలు చేయవచ్చు.
- లక్ష్మి , గణేష్ విగ్రహం– మీరు దీపావళి రోజున పూజించబడే లక్ష్మి , గణేష్ ధన్ తేరస్ రోజున మాత్రమే కొనుగోలు చేయాలి. ధన్ తేరస్ రోజున లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయడం శుభప్రదమని చెబుతారు. మీరు ఇలా చేస్తే మీకు అదృష్టం, సంతోషం , ఐశ్వర్యం కలుగుతాయి. ఐశ్వర్యాన్ని ప్రసాదించే లక్ష్మి దేవి విగ్రహాన్ని ఈ రోజు కొనుగోలు చేయడం శుభప్రదం.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించదలిచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



- ఇత్తడి– రాగి వస్తువులు– పౌరాణిక పురాణాల ప్రకారం, ధన్వంతరి సముద్ర మథనం సమయం లో కనిపించి నప్పుడు, అతని చేతిలో ఒక ఇత్తడి కలశం ఉంది, అది అమృతంతో నిండి ఉంటుంది. ధన్వంతరికి ఇత్తడి అంటే చాలా ఇష్టమని నమ్ముతారు. కాబట్టి, ఈ రోజు ఇత్తడి వస్తువులను కొనడం శ్రేయస్కరం.

## ధన త్రయోదశి – శ్రీ మహాలక్ష్మి జన్మదినం

దేవతలు, దానవులు అమృతం కోసం క్షీర సాగరం చిలుకుతున్న సమయంలో ఆ పాలసముద్రం నుంచి శ్రీ మహాలక్ష్మి జన్మించింది.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

అంతే కాదు. సంపదలను ప్రసాదించే కల్పవృక్షం, కామధేనువు, దేవ వైద్యుడు ధన్వంతరి కూడా శ్రీ మహాలక్ష్మితో పాటే జన్మించారు. ఆ రోజు ఆశ్వయుజ కృష్ణ త్రయోదశి. ఎంత చదువు చదివినా.,, ఎన్ని తెలివితేటలు ఉన్నా., శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం లేకపోతే జీవితం శూన్యం. అందుకే.. సర్వ సంపద ప్రదాయిని అయిన శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం సర్వ మానవాళి ఈ రోజున శ్రీ మహాలక్ష్మి ని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి, ఆమె ఆశీస్సులు అందుకుంటారు. శ్రీ మహాలక్ష్మి .., ధనానికి ప్రతిరూపం. అందుకే., ఆమె జన్మదినమైన ఈ ఆశ్వయుజ కృష్ణ త్రయోదశిని..'ధన త్రయోదశి' అన్నారు.

## దీపాలంకరణ, లక్ష్మీ పూజ

దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్
దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోఽస్తుతే



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

దీప జ్యోతి ని పర బ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వాని కి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళా మణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువలు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవ నదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువు లో అరుదెంచటం విశేషం. మనో నిశ్చలతకు, సుఖ శాంతులకు అనువైన కాలమిది. దీపాల పండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒక మారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్ద నున్న ఐరావతం అను ఏనుగు మెడలో వేస్తాడు అది ఆ హారాన్ని కాలి



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

తో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వ సంపదలు పోగొట్టుకుని దిక్కు తోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వ సంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మి దేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.."నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్ష లక్ష్మి రూపంగా, విజయాన్ని కోరేవారికి



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

విజయలక్ష్మి గా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మి గా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మి గా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మి దేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వ సంపదలు చేకూరుతాయని విశ్వాసం.

## చాలా శక్తివంతమైన లక్ష్మి మంత్రాలు:

లక్ష్మి అమ్మవారు తన భక్తులకి సంపదలు, అన్ని అదృష్టాలను వరంగా ప్రసాదించే దేవత. ఆమె హిందూమతంలో చాలా శక్తివంతంగా, ఎక్కువగా పూజింపబడే దేవత. లక్ష్మీదేవిని ఉద్దేశించిన మంత్రాలను పఠించటం వలన అదృష్టం కలిసొస్తుంది.

పాజిటివ్ తరంగాలను సృష్టించే అర్థవంతమైన పదాలే మంత్రాలు. ఇవి పఠించటం వలన విశ్వం నుంచి కోరుకున్న విషయాలు మీ వద్దకు ఆకర్షించబడతాయి. ఈ మంత్రాలు లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకునే శక్తివంతమైన మంత్రాలు.



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఒకసారి మీరు లక్ష్మీ మంత్రాలను చదవటం మొదలుపెడితే, ఏకాగ్రత కుదరటానికి కొంచెం సమయం పడుతుంది. ఏకాగ్రత కుదిరాక, భక్తులకి అనంత సంపదలు, అదృష్టాలు ప్రవాహంలా వచ్చి పడతాయి. ఈ మంత్ర శక్తి, దేవతానుగ్రహం కలవటానికి 40 నుంచి 50 రోజుల వరకూ పడుతుంది. అది కూడా భక్తుని ఏకాగ్రత మరియు భక్తిమీద ఆధార పడి వుంటుంది.

## లక్ష్మీ మంత్రం ఉపాసన ప్రారంభించడం

లక్ష్మీ మంత్రాలు చాలా నే ఉన్నాయి. మేము అత్యంత శక్తివంతమైన లక్ష్మీ మంత్రాలను ఇక్కడ పొందుపరిచాం. అందులో ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేక వైబ్రేషన్ ను, చుట్టూ శక్తిని సృష్టిస్తాయి. ఒక్కొకటి అదృష్టం,సంపద మరియు సుఖాన్ని తెస్తాయి. లిస్టును ఒకసారి చదివి మీకు అవసరమైన మంత్రాన్ని జపించండి.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.